అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 05 మార్చి 2025 పేజీలు : 04

అనంతపురం జిల్లాకు సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లుకు

రూ.2.86 కోట్లు మంజూరు

అనంతపురం అగ్రికల్చర్, మార్చి 04 ప్రభాతవార్త:

సబ్సిడీపై వ్యవసాయానికి 2024-25 సంవత్సరానికి గాను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ మంగళవారం ప్రభాతవార్తతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో 2024-25 సంవత్సరానికి గాను వ్యవసాయ యంత్రీకరణ ఎస్ఎంఎమ్ పథకం కింద వ్యవసాయ శాఖ మరియు ఏపీ ఆగ్రో సంస్థ ద్వారా 50% సబ్సిడీతో వ్యవసాయానికి అవసరమైన పనిముట్లు సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైందని ఆమె తెలిపారు. దీనికి సంబంధించి మార్గదర్శకాలు అందాయని వివరించారు జిల్లాకు రూ.286.93 లక్షలు రాయితీ నిధులు మంజూరయ్యాయని తెలియజేశారు. 1661 యూనిట్లు అమలు చేయడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని ఏపి ఆగ్రో సంస్థకు అనుమతులు వచ్చాయని తెలియజేశారు. లబ్దిదారులు ఎంపిక చేయడానికి అర్హత నిబంధన గత ఐదు సంవత్సరాలుగా వ్యవసాయ శాఖ నుండి పనిముట్లు లబ్ది పొందిన ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులు, చిన్న సన్నకార రైతులు అయి ఉండాలని, పైన తెలిపిన రైతులు తప్పనిసరిగా ఈ పంటలో నమోదయి ఉండాలని అలాగే అటవీ భూములు కలిగిన రైతులకు కూడా ఈ పథకాలకు అర్హులని, కుటుంబంలో ఒక్క రైతుకు మాత్రమే అర్హులని, ఒక్క రైతుకు ఒక పనిముట్టు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని

జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ

తెలియజేశారు. ట్రాక్టర్ పనిముట్లుకు అవసరమైన రైతులు తప్పనిసరిగా ట్రాక్టర్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. రాయితీ వివరాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిఎం ఆర్కే వివై-ఎస్ఎం మార్గదర్శకాలు 14.11.24 ప్రకారం చిన్నా సన్నాకార రైతులు ఎస్సీ ఎస్టీ రైతులకు 50% రాయితీ లేదా గరిష్టంగా అనేక్సర్ వన్ ప్రకారం రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో రైతు వారి యొక్క వాటాను మాత్రమే చెల్లించడం జరుగుతుంది. రైతులు గ్రామ పరిధిలో ఉన్నటువంటి రైతు సేవా కేంద్రాల ద్వారా ఆన్లైన్ విధానంలో ఎన్ఐసి వారిచే తయారు చేయబడిన వెబ్ అప్లికేషన్ మరియు మొబైల్ అప్లికేషన్ ద్వారా మాత్రమే ఈ పథకం కింద అప్లై చేయడం జరుగుతుందని ఆమె వివరించారు. ఇది సంబంధిత వ్యవసాయ మరియు సహాయ వ్యవసాయ సంచాలకులకు వారు అప్రూవల్ చేసిన తర్వాత రైతు యొక్క వాటాను ఆగ్రోస్ వారి యొక్క అకౌంట్‌కి చెల్లించడం జరుగుతుందని ఏపి ఆగ్రోస్ వారు రైతు యొక్క వాటాను మరియు పర్చేజ్ ఆర్డర్‌ను తయారీదారులకు ఇచ్చినప్పుడు వాళ్ళు సంబంధిత వ్యవసాయ పనిముట్లు రైతు సేవా కేంద్రానికి సరఫరా చేయడం జరుగుతుందని తెలియజేశారు. సంబంధిత వ్యవసాయ అధికారి మరియు రైతు సమక్షంలో రైతులకు పనిముట్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వీటిని జాయింట్ తనిఖీలు నిర్వహించి రాయితీ కొరకు కమీషనర్ వాని కార్యాలయానికి పంపించిన తర్వాత రాయితీ నగదు ఏపీ ఆగ్రోస్ వారి ద్వారా తయారీదారి వారికి ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ ప్రక్రియ అంతా ఈ నెల 26 తేదీలోపు పూర్తి చేయాలని కమీషనర్ వారి కార్యాలయం నుండి నిబంధనలు వచ్చాయని ఆమె పేర్కొన్నారు. అదే విధంగా ఎన్ఐసి వారు తయారుచేసిన వెబ్ అప్లికేషన్ గురించి క్షేత్రస్థాయిలో సిబ్బందికి 5-03-2025లోపు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం మండలాలు గ్రామాలు వారిగా లక్ష్యాలను 5వ తేదీ లోపు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె వివరించారు.

నీటి సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసిన పరిటాల సునీత

- హంద్రీనీవా ద్వారా రాప్తాడులోని 38చెరువులకు నీరందించాలని విజ్ఞప్తి

అనంతపురం, మార్చి 4, ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గంలోని సాగు, త్రాగునీరు, రైతుల సమస్యల్ని ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అమరావతికి వెళ్లిన ఎమ్మెల్యే సునీత మంగళవారం ముఖ్యమంత్రిని కలిశారు. నియోజకవర్గంలో ప్రధానంగా హంద్రీనీవా ద్వారా నీరందించే అంశం గురించి చర్చించారు. హంద్రీనీవా 2వదశలో కాల్వకు లైనింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో రైతుల నుంచి వచ్చిన అభ్యంతరాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. లైనింగ్ పనులు చేస్తే రాప్తాడు నియోజకవర్గంలో 38చెరువులకు నీరందే అవకాశం లేదని, భూగర్భజలాలు తగ్గే ప్రమాదం ఉందని వివరించారు. కాలువ వెంబడి గల వివిధ చెరువులు, కుంటలకు హంద్రీనీవా నీరు అందేలా.. తూములను ఏర్పాటు చేయటం, కాలువ సమీపంలో వంకలపై గల చెక్ డ్యామ్ లకు నీరు అందించే విధంగా తూములు ఉండాలని, కాలువ ఉన్న ప్రాంతంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు కాలువను దాటే విధంగా వంతెనలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా రాప్తాడులో 70వేల ఎకరాలకు పైగా హంద్రీనీవా పరిధిలో ఆయకట్టు ఉందన్నారు. ఇప్పటి వరకు డిస్ట్రీబ్యూటరి సిస్టమ్ లేనందున తాత్కాలికంగా హంద్రీ నీవా నీటిని కాలువ ద్వారా చెరువులకు సరఫరా చేస్తున్నారు. ఆయకట్టును స్థిరీకరించి.. పంట కాలవల అభివృద్ధి చేస్తే భూగర్భ జలాలు సంవృద్ధిగా ఉంటాయన్నారు. దీని వలన పరోక్షంగా మరో 10వేల ఎకరాలు సాగులోకి వస్తుందన్నారు. కావున మా విన్నపాన్ని పరిగణలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. మరోవైపు జీడిపల్లి నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల ప్రాజెక్టు కోసం భూములిచ్చిన రైతులకు పరిహారం ఇచ్చే అంశాన్ని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 2018లో అప్పట్లో మీ మీద నమ్మకంతో భూములిచ్చిన రైతుల్లో చాలా మందికి ఇప్పటికీ పరిహారం అందలేదన్నారు. యూపీపీ కాలువకు సంబంధించి భూసేకరణకు మొత్తం రూ.50.00 కోట్లకు గాను రూ.4.86 కోట్లు గతంలో చెల్లించారన్నారు. ప్రస్తుతం రూ.14.50 కోట్లకు సీఎఫ్ఎంఎస్ ద్వారా భూసేకరణ చెల్లింపుల కోసం అప్లోడ్ చేశారన్నారు. వెంటనే ఈ రూ.14.50 కోట్ల నిధులు విడుదల చేసి.. పనులను పునః ప్రారంభించాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీత చెప్పిన అన్ని అంశాల మీద ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. రాప్తాడు నియోజకవర్గ రైతులకు ఎలాంటి నష్టం జరగనివ్వమని.. చెరువులకు నీరందించే విషయంలో రాజీ ఉండదని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుని వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ ఏర్పాట్లు చేపట్టాలి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, పాల్గొన్న అధికారులు

అనంతపురం కలెక్టరేట్, మార్చి 4 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెల 8వతేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినత్సోవం ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8వతేదీన నగరంలోని జెఎన్‌టియు ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. రాష్ట్రస్థాయిలో రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొంటుండగా జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సిఎం కార్యక్రమాన్ని లైవ్ స్ట్రీమింగ్ పెట్టాలన్నారు. ఇందుకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమం కోసం హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్‌డిసిని నోడల్ అధికారిగా నియమించాలని, ఇన్విటేషన్ కార్డు తయారు చేయాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా 2కె మారథాన్ నిర్వహించాలని, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, మహిళలకు హెల్త్ చెకప్ చేయాలని, మెడికల్ క్యాంపులు పెట్టాలని, నూట్రీషన్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని వివిధ రంగాల్లో విజయవంతమైన మహిళలను సన్మానించాలన్నారు. బ్యాంకర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు ఇవ్వాలని, పిఎంఈజిపి, ఎంఎస్ఎంఇ రుణాలు, పిఎం విశ్వకర్మ, ముద్రలోన్స్ మంజూరు చేయాలని ప్రతి పథకం కింద ఆయా బ్యాంకుల పరిధిలో మహిళలకు రుణాలు ఇవ్వాలని, ప్రతి బ్యాంకులు కూడా రుణాలు మంజూరు చేయాలని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు మంజూరైన రుణాలను మహిళా లబ్దిదారులకు అందించాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో డిఆర్ఒ ఏ.మలోల, ఐసిడిఎస్ పిడి బిఎన్ శ్రీదేవి, ఎల్‌డిఎం నర్సింగరావు, డిఆర్‌డిఎ పిడి ఈశ్వరయ్య, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ప్రతాప్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఏడిసిసి బ్యాంకు సిఇఒ సురేఖరాణి, ఒఎన్‌డిసి నోడల్ అధికారి ఇషాంత్, కలెక్టరేట్ ఏఒ అలెగ్జాండర్, బ్యాంకర్లు, ఐసిడిఎస్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో జనసేన ఆవిర్భావ సభ

- అనంతపురం జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసీ వరుణ్ పిలుపు

మాట్లాడుతున్న వరుణ్

హాజరైన కార్యకర్తలు

అనంతపురం వైద్యం, మార్చి 4 ప్రభాతవార్త

తొలి జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను పిఠాపురం వేదికగా పండగ వాతావరణం లో నిర్వహించాలని తమ అధినేత జనసేన రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సంకల్పించారు. ఆయన పిలుపుమేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు అందరూ ముందుకెళ్లాలని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ అనంత పురం పార్లమెంట్ సమన్వయకర్త టిసి వరుణ్ పిలుపు నిచ్చారు. మంగళవారం అనంతపురం యాదవ కళ్యాణ మండపంలో ఆవిర్భావ దినోత్సవ సన్నహాకా సమా వేశాన్ని నిర్వహించారు. అనంతపురం పార్లమెంట్ పరిధి లోని ఏడు నియోజకవర్గాల ఇన్చార్జిలు, మండల అధ్య క్షులు, రాష్ట్ర జిల్లా నగర పట్టణ కమిటీల నాయకులు కార్యకర్తలు వీర మహిళలు హాజరయ్యారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు టిసి వరుణ్ మాట్లాడుతూ... పదేళ్ల కష్టానికి ఫలితం ప్రతిబింబించేలా ఈ ఆవిర్భావ సభను జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నాం. అనంత ఊరువాడ నుంచి జనసంద్రంగా తరలి వెళ్లేందుకు ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరికి వాహన సదుపాయం కల్పిస్తామన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గాల ఇన్చార్జీలు, మండల అధ్యక్షులు పార్టీ శ్రేణులను సమ న్వయం చేసుకొని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, కార్య క్రమాల కమిటీ సభ్యులు భవాని రవికుమార్, సింగన మల నియోజకవర్గం ఇంచార్జ్ సాకే మురళి, తాడిపత్రి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ పర్సన్స్ మణికంఠ, గౌతమ్, బాల్యం రాజేష్, సీనియర్ నాయకులు లక్ష్మీపతి, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు మురళి, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వ రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు సంజీవ రాయుడు, రాపా ధనంజయ్, చొప్ప చంద్ర, జిల్లా సహా కార్యదర్శిలు జయమ్మ, అవుకు విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారా యణ, నగర ప్రధాన కార్యదర్శి మేదర వెంకటేష్, హుస్సేన్, దరాజ్ భాష, నగర కార్యదర్శిలు కుమర మురళి, విశ్వనాథ్, లాల్ స్వామి, సంపత్, నగర సహాయ కార్యదర్శిలు నెట్టికంటి హరీష్, ఆకుల అశోక్, వీర మహిళలు అనసూయ, శైలజ, దాసరి సరిత, శరణ్య, మంజుల పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

శ్రీ సత్య సాయి జిల్లా, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:

పకృతి వ్యవసాయంపై రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్ పేర్కొన్నారు. మంగళవారం సాయిరాం ఫంక్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ శాఖ, ఉద్యానవనశాఖ, సెరీ కల్చర్, వెలుగు శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, డిఆర్డిఏ పిడి నరసయ్య, ఉమ్మడి జిల్లా డి పి ఎం లక్ష్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానాలను అన్ని గ్రామ పంచాయతీలలో ఉన్న రైతు సేవా కేంద్రాల ద్వారా మహిళా సంఘాల ద్వారా ముందుకు తీసుకువెళ్లాలని రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి ఆదాయం చేకూరే విధంగా సహకారాన్ని అందించాలన్నారు. అదేవిధంగా మన జిల్లాలో వర్షపాతం తక్కువగా ఉంటుందని, దాని వలన పంటలు వేయకుండా బీడు భూములు అధికంగా ఉంటున్నాయని, అలా కాకుండా ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటిస్తూ మహాగని, మునగ, సిల్వర్ ఓక్ చెట్లను పెట్టడం వలన నేలను సూర్య రశ్మి పడకుండా ఆర్గానిక్ కార్బన్ శాతం తగ్గకుండా కాపాడుకోవచ్చు ప్రధాన పంటలు వేరుశేనగ, కంది , చిరుధాన్యాలు ప్రకృతి వ్యవసాయ విధానాలను అమలు చేస్తూ పండించడం వలన ఆరోగ్యకరమైన ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయడమే కాకుండా మంచి ధరల్లో ఆదాయం పొందవచ్చు అని తెలిపారు. రైతులు తాము ప్రకృతి వ్యవసాయవిధానాలను పాటిస్తూ పొందినటువంటి అనుభవాలను అందరితో పంచుకోవడంతో పాటుగా రజిని అనే రైతుకు జాతీయస్థాయి వినూత్న మోడల్ రైతుగా ఆర్ సి ఓ ఎన్ ఎఫ్ నాగపూర్ నందు అవార్డు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. డీపీఎం లక్ష్మా నాయక్ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను, మోడల్స్ , కె ఏ పి మొదలైన అంశాలను క్లుప్తంగా వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, మండల మహిళ సమైక్య సభ్యురాలు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్ , రైతులు రజని, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ వైద్యసేవ ట్రస్ట్ కింద ఉచితంగా వైద్యం అందించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 4 ప్రభాతవార్త

డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద ఖచ్చితంగా ఉచితంగా వైద్య అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు.

మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్యసేవ ట్రస్ట్ జిల్లా క్రమశిక్షణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద ఎంపానల్ అయిన ఆసుపత్రుల్లో డాక్టర్లు అందుబాటులో వుండాలన్నారు. డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్యసేవ ట్రస్ట్ కింద డబ్బులు వసూలు చేయరాదని, ఎక్కడైనా అలా చేస్తే అలాంటి ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆసుపత్రులపై వుందన్నారు. డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్యసేవ ట్రస్ట్ కింద ఫీజులు వసూలు చేస్తున్నారు, ఇతర కారణాలో వచ్చిన గ్రీవెన్స్‌కు సంబంధించి జిల్లా క్రమశిక్షణ కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే నోటీసులు ఇచ్చి విచారణ చేయాలన్నారు. ఆర్‌టిజిఎస్, ఐవిఆర్ఎస్ నుండి నేరుగా ప్రజలకు కాల్స్ వస్తున్నాయని ఫోన్ ద్వారా ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో వున్నారా సిబ్బంది ప్రవర్తనపై వైద్య మిత్రులు, ఆసుపత్రి సిబ్బంది ఎవరైనా డబ్బులు అడిగినా మందులు అక్కడే దొరికాయా, పరిశుభ్రత తదితర అంశాలపై ప్రశ్నలు అడుతున్నారని అందులో లేదు అనేది వస్తే తమకు ఫిర్యాదులు వస్తున్నాయని సక్రమంగా సేవలు అందించని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్యసేవ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, రిటైర్డ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణప్రసాద్, ఆయా ఆసుపత్రుల హెడ్స్, తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంవత్సరం ముగుస్తున్నా...

విద్యార్థులకు అందని కాస్మోటిక్స్ చార్జెస్..!

- ఎస్సీలో నాలుగు, ఎస్టీలో మూడు నెలలు పెండింగ్
- బీసీ విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభం నుండి అందని వైనం
- ఇది జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్ విద్యార్థుల పరిస్థితి
- తెలిసినా పట్టించుకోని ఆయా సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 4 ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతన్న పేద విద్యార్థులకు గత కొన్ని నెలలుగా ప్రభుత్వం కాస్మోటిక్స్ చార్జెస్‌లను చెల్లించడం లేదు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం ఆయా సంక్షేమ శాఖ ఉన్నతాధికారులకు తెలిసినా కూడా పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

అనంతపురం జిల్లాలో ఎస్సీ-51 హాస్టల్స్‌లో 5200 మంది విద్యార్థులు, ఎస్టీ-5 హాస్టల్స్‌లో 530 మంది విద్యార్థులు, బీసీ-55 హాస్టల్స్‌లో 7230 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ విద్యార్థులకు జీవో నెం:9 ప్రకారంగా 3 నుండి ఆరో తరగతి వరకు బాయ్స్‌కు రూ.125, గర్ల్స్‌కు రూ.130, ఏడవ తరగతి నుంచి పదో తరగతి వరకు బాయ్స్‌కు రూ.150లు, గర్ల్స్‌కు రూ.200లు, ఇంటర్మీడియట్ ఆపై చదువుతున్న బాయ్స్‌కు రూ.200లు, గర్ల్స్‌కు రూ.250లుతో పాటు బాయ్స్‌కు అదనంగా కట్టింగ్‌కు రూ.50లు కాస్మోటిక్ చార్జెస్ చెల్లిస్తారు. విద్యార్థులు అందజేసిన బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం ప్రతి నెల కాస్మోటిక్ చార్జెస్‌ను జమ చేయాల్సి వుంది. ఆ డబ్బుతో విద్యార్థులకు తమకు కావాల్సిన కాస్మోటిక్స్‌ను కొనుగోలు చేసుకుంటారు. అయితే ఎస్సీ హాస్టల్స్ విద్యార్థులకు గత ఎడాది నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నాలుగు నెలలుగా, ఎస్టీ హాస్టల్స్ విద్యార్థులకు డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి మూడు నెలలుగా, బీసీ హాస్టల్స్ విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి నేటి వరకు కాస్మోటిక్స్ చార్జెస్‌ను చెల్లించకపోవడం ఆయా సంక్షేమ శాఖల ఉన్నతాధికారుల నిర్లక్షా్యనికి నిదర్శనం. దీంతో విద్యార్థులు తమను చూసేందుకు వచ్చే తల్లిదండ్రులతో కాస్మోటిక్ చార్జెస్ రాలేదని చెప్పి కావాల్సిన కాస్మోటిక్స్‌ను బయట కొనుక్కుంటున్నారు. ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ విద్యార్థులకు నాలుగు, మూడు నెలలు కాగా...బీసీ హాస్టల్స్ విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభం నుండి నేటి వరకు అంటే ఏడున్నర నెలల నుండి కాస్మోటిక్ చార్జెస్‌ను చెల్లించకపోవడాన్ని చూస్తే ఉన్నతాధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. మరో రెండు నెలల్లో ప్రస్తుత విద్యా సంవత్సరం పూర్తిగా ముగియనుంది. కనీసం అప్పటి లోపు అయినా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వీడి విద్యార్థులకు కాస్మోటిక్స్ చార్జెస్‌ను చెల్లిస్తారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

త్వరలోనే చెల్లిస్తాం
ఎస్సీ వెల్ఫేర్ డీడీ రాథిక

అనంతపురం జిల్లాలోని 51 ఎస్సీ హాస్టల్స్ విద్యార్థులకు గత నాలుగు నెలలుగా కాస్మోటిక్ చార్జెస్ రాలేదన్న మాట వాస్తవమే. త్వరలోనే విద్యార్థులు అందజేసిన ఖాతాల్లో జమ చేస్తాం.

మూడు నెలలు పెండింగ్ వాస్తవమే
ఎస్టీ వెల్ఫేర్ జిల్లా అధికారి రామాంజినేయులు

ఎస్టీ వెల్ఫేర్‌లోని ఐదు హాస్టల్స్‌లో 530 మంది విద్యార్థులకు డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి మూడు నెలలు కాస్మోటిక్ చార్జెస్ పెండింగ్ ఉన్న మాట వాస్తవమే. బడ్జెట్ వుంది. వెంటనే బిల్లులు పెట్టి ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకుంటాం.

విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ఇవ్వలేదన్న మాట వాస్తవమే
: బీసీ వెల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి

బీసీ వెల్ఫేర్‌కు సంబంధించి 55 హాస్టల్స్‌లో 7230 మంది విద్యార్థులకు ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ఇప్పటి వరకు కాస్మోటిక్ చార్జెస్ ఇవ్వలేదన్న మాట వాస్తవమే. అతి త్వరలోనే బడ్జెట్ వస్తుంది. బడ్జెట్ వచ్చిన వెంటనే బిల్లులు పెట్టి విద్యార్థులు ఇచ్చిన ఖాతాల్లో జమ చేస్తాం.

తాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

పది పరీక్షలు పగడ్బందీగ నిర్వహించాలి - ఆర్జెడి శామ్యూల్

4>>

జగనన్న , టిడ్కోఇళ్ళు పూర్తి చేయాలి

నవోదయం 2.0పై విస్తృతంగా అవగాహన కల్పించాలి

నపురాతన ఆంజనేయస్వామి దేవాలయాలపై పరిశోధన

బ్రహ్మసముద్రం.మార్చ్ 4. ప్రభాతవార్త.

దేవాలయాలను పరిశీలిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని గ్రామాల యందు ఉన్న పురాతన ఆంజనేయ స్వామి దేవాలయాలపై అనంతపురం పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్. .,మ్యూ డాక్టర్ రజిత.జే విజయ కుమార్.రిటర్డ్ డిప్యూటీ డైరెక్టర్ పురావస్తు శాఖ మరియు మ్యూసియమ్స్. తెలంగాణా.సత్యభామ రిటైర్డ్‌డైరెక్టర్‌జనరల్ (ఏయస్ఐ)వీరు పరిశోధననిమిత్తం దేవాలయాలను సందర్శించి విజయనగరం సామ్రాజ్యం నాటి కాలంలో నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలను సందర్శించి వాటి ప్రాముఖ్యత పై పరిశోధన నిమిత్తం బ్రహ్మ సముద్రం మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయం ను సందర్శించడ మైనది ఈ సందర్భంగా డాక్టర్ రజిత మాట్లాడుతూ పురావస్తు శాఖ ఆధ్వర్యంలో విజయ నగర సామ్రాజ్యం కాలం నందు నిర్మించినది దేవాలయాలపై పరిశోధన చేస్తున్నామని తెలియ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపి డి ఓ నందకిషోర్ పాల్గొన్నారు.

గల్లంతయిన విద్యార్థి మృతదేహం లభ్యం

గల్లంతైన విద్యార్థి మృతదేహాన్ని వెలుగు తీసిన గజ ఈతగాల్ల బృందం

కళ్యాణదుర్గం రూరల్ మార్చి 4 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మండలం నారాయణపురం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు దుర్గేష్ కుమారుడు దర్శన్ ఆదివారం మిత్రులతో కలిసి సరదాగా ఈతకు వేళ్లి గల్లంతయిన విషయం తెలిసిందే అప్పటినుంచి పోలీస్ సిబ్బంది గజ ఈతగాల్లతో గాలింపు చేపట్టారు మంగళవారం రోజున విద్యార్థి దర్శన్ మృతదేహం వెలుగు తీశారు పోలీసులు దర్శన్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. నారాయణపురం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

వైద్యురాలిపై చర్యలు తీసుకోండి

హిందూపురం టౌన్ మార్చి 04 ప్రభాతవార్త

ఆసుపత్రి సూపరిండెంట్ లింగన్నకు సమస్యను వివరిస్తున్న బాధితులు

హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా వైద్యురాలి నిర్లక్ష్యంవల్ల ఓ మహిళ ప్రాణం బలైయిందని ఆరోపిస్తూ హిందూపురం ప్రభుత్వాసుపత్రి వద్ద బాధితులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారుఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ వైద్యులరాలిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు గత మూడు రోజుల క్రితం హిందూపురం పట్టణానికి చెందిన ప్రీతి 27 అనే గర్భవతి ప్రసవం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది ఓ మహిళా వైద్యురాలు ప్రీతి అనే గర్భవతికి అన్ని పరీక్షల నిర్వహించి సీజరిన్ ద్వారా డెలివరీ చేయడంతో మగ బిడ్డకు జన్మనిచ్చింది డెలివరీ అనంతరం ప్రీతి అనే మహిళకు తీవ్రంగా రక్తస్రావం కావడంతో మహిళా డాక్టర్ ఆసుపత్రిలో అందుబాటులో లేకపోవడంతో డ్యూటీలో ఉన్న నర్సులు మహిళా డాక్టర్ కు ఫోన్ ద్వారా సమస్యను వివరించారు అయినా మహిళ డాక్టర్ నిర్లక్ష్యం చేస్తూ ఆఖరికి ఆలస్యంగా వచ్చి ప్రీతి అనే మహిళ అనారోగ్య సమస్యలు తెలుసుకుని మీరు వెంటనే అనంతపురంకు వెళ్లాలని సూచించారు అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్తే అక్కడున్న డాక్టర్లు పరీక్షించి సక్రమంగా సిజరింగ్ చేయలేదని కుట్లు ఊడిపోయాయని దీనివల్లనే రక్తస్రావం ఎక్కువైందని తెలిపారని బాధితులు అన్నారు అయితే తీవ్ర అనారోగ్యానికి గురై ప్రీతి అక్కడే మృతి చెందిందని తెలిపారు. దీంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా వైద్యురాలి నిర్లక్ష్యం వలనే నా భార్య మృతి చెందిందని ఆరోపిస్తూ భర్త కుటుంబ సభ్యులు హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ లింగన్నకు ఫిర్యాదు చేశారు హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం వల్ల రోగుల ప్రాణాలు పోవడం సర్వ సాధారణమైపోయింది ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఆసుపత్రి పై దృష్టి సారించి ఆసుపత్రిని గాడిలో పెట్టాలని రోగులు కోరుతున్నారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

ఇంద్ర నాథ్ గుప్తా ఫైల్ ఫోటో

హిందూపురం టౌన్ మార్చి 04 ప్రభాతవార్త

హిందూపురం రైల్వే స్టేషన్ లో మంగళవారం పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు వందే భారత్ రైలు కిందపడి హిందూపురం పట్టణం సత్యనారాయణపేటకు చెందిన ఇంద్రనాథ్ గుప్తా 52 మృతి చెందాడు బంధువులను రైల్వేస్టేషన్లో వదలడానికి ఇంద్రనాథ్ గుప్తా రైల్వే స్టేషన్ కు వెళ్ళాడు ఈ క్రమంలో ద్విచక్ర వాహనాన్ని తీసుకొని తిరిగి ఇంటికి వచ్చేందుకు రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదం జరిగినట్లు రైల్వే ఎస్సై శ్రీనాథ్ రెడ్డి తెలిపారు.

మద్దానేశ్వరస్వామి పాలనకాల తరలింపులో బండి.

రాయదుర్గం, మార్చి 04 ప్రభాతవార్త:

పానకాల తరలింపులో పాల్గొన్న బండి క్రిష్టప్ప

పట్టణ సమీపంలోని శ్రీ మద్దానేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా మంగళవారం స్వామివారికి భక్తులు వెయ్యిక్కబడులు తీర్చుకోవడానికి పట్టణంలోరి రాజీవ్‌గాంధి కాలనీ, గ్యాస్‌గోడౌన్ ఏరియా తదితర ప్రాంతాల నుండి స్వామివారికి పాలనాలకు తరలింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి క్రిష్టప్ప ఊరేగింపులో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పాలనకాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని పాటిస్తూ పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తున్న స్వామివారికి పానకాలు సమర్పణ కార్యక్రమం చేసి ఆ భగవంతుడు ఆశీస్సులు పొందడం భక్తులు ఉత్తమ మార్గానికి నిదర్శనమని ఆయన తెలిపారు. భక్తితోనే మానవులకు ముక్తి లభిస్తుందని ఎలాంటి కల్మషం లేని భక్తితోనే మానవులు ఆ భగవంతుని కృపకు పాత్రులు అయితే భగవంతుడు కర్మ ఫలాలను సిద్ధింప చేస్తారని ఈ విషయం అందరూ దృష్టిలో ఉంచుకొని దైవభక్తులా కొనసాగాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు అజయ్‌టైలర్ రఘు, లాలెప్ప, శ్రీనివాసులు, శివన్న, శ్రీరాములు, నాగరాజు, చిన్నా, మిత్రులు భీమరాజులు, గొల్ల బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ జన్మదిన వేడుకలు

హిందూపురం మార్చి 4 ప్రభాతవార్త

సన్మానిస్తున్న బాచి, మంగేష్

వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, టిడిపి బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి బేవినహళ్లి ఆనంద్ కుమార్ వేడుకలు మంగళ వారం ఘనంగా జరిగాయి. ఆపార్టీ నాయకులు భాస్కర్, మంగేష్, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు తదితరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూలమాలలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా శ్రీ కొల్లాపురమ్మ ఆలయ వేడుకలు

హిందూపురం మార్చి 4 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ కొల్లాపురమ్మ ఆలయం 5వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. సోమవారం నుంచి విశేష పూజ కైంకర్యాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం అమ్మవారి మూల విరాట్‌కు పంచామృత అభిషేకాలు, విశేష పుష్పాలంకరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న సంతర్పణ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్సీ అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేసిన సీఎం చంద్రబాబు

టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్న కృష్ణ

గుమ్మగట్ట, మార్చి 04 ప్రభాతవార్త:

తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్న కృష్ణ

బడ్జెట్ సమావేశాల్ల ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎస్సీ ఎస్టీల అభివృద్ధి సంక్షేమాలకై పెద్దపీట వేశారని తెలుగుదేశం పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్న కృష్ణ పేర్కొన్నారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడేలా ఆంధ్రంప్రదేశ్ రాష్ట్రం ఎన్నడూ లేని విధంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన అత్యంత హర్షం వ్యక్తం చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవలు శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎస్సీలకు ప్రాధాన్యత నిస్తూ ఎస్సీ ఎస్టీల 2025 -2026 ఆర్థిక సంవత్సరానికి గాను అభివృద్ధి రూ.20,280 కోట్లు ఎస్సీల సంక్షేమానికి కేటాయించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆర్థికశాఖమంత్రి పయ్యవులకేశవ రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ కాల్వ శ్రీనివాసులుకు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందటానికి కారణమైన కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ఎస్సీ ఎస్సీల తరుపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కోరడమైనది.

నిబంధనలను ఉల్లంఘిస్తే లైసెన్సులు రద్దు చేస్తూ క్లినిక్‌లను సీజ్ చేస్తాం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.దేవి

రాయదుర్గం, మార్చి 04 ప్రభాతవార్త:

ఆర్ఎంపి వైద్యులతో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని బి.దేవి

పట్టణంలోరి ఆర్ఎంపి వైద్యులు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి రోగులకు వైద్యం నిర్వహిస్తే తమ లైసెన్సులు రద్దు చేసి క్లినిక్లను సీజ్ చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.దేవి హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని ఎన్జీఓహోంలో పట్టణంలో ఉన్న ఆర్ఎంపి వైద్యులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్ఎంపి వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని, అందులో పారిసెట్మాల్ మాత్రమే ఉపయోగించాలని, ఎలాంటి సెలైన్ బాటిల్ కూడా ఎక్కించకూడదని హెచ్చరించారు. తమ లైసెన్సు సర్టిఫికెట్లను క్లినిక్లలో ఉంచుకోవాలన్నారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని రోగులకు మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలని ఆమె సూచించారు. ఆర్ఎంపిలకు వైద్యం పట్ల అవగాహన లేకపోవడంతో తరుచూ వైద్యం చేయడం వల్ల రోగులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆమె గుర్తు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రథమ చికిత్స తప్ప వేరే వైద్యం అందించకూడదని వారికి ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సలహాదారుడు కెంచె లక్ష్మినారాయణ, డాక్టర్ రమేష్, ఆర్ఎంపి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉజార్తికుంట అభివృద్ధికి మద్దతు అందించండి

రాయదుర్గం రూరల్, మార్చి 04 ప్రభాతవార్త:

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న దర్గా కమిటి సభ్యులు

పట్టణంలోని కొండకు ఆనుకొనిఉన్న హజరత్ సయ్యద్ జాఫర్ షావలి దర్గా ఉజార్తికుంట అభివృద్ధికి మద్దతు అందించాలని హజ్రత్ సయ్యద్ జాఫర్ షావలి నిర్వాహకులు ఎస్.అల్లాబకష్, నిజామ్, బ్రెడ్‌సర్మస్ తదితరులు విజ్ఞప్తి చేశారు. మంగళ వారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో వారు తహసీల్దార్ నాగరాజును కలిసి వినతిపత్రం అందించి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హజరత్ సయ్యద్ జాఫర్ షావలి దర్గా భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, దర్గా పరిసరాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా మెయిన్ గేట్ నిర్మాణం, పరిసరాలపరిశుభ్రత, భక్తులకుఅనుకూలంగా వసతులుకల్పించడం జరిగుతుందని, ఊజార్తికుంట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు మరియు భక్తులకు మరింతమేలు చేకూర్చేందుకు స్వచ్ఛ భారత్ అబియాన్‌లో బాగంగా చర్యలు చేపట్టామన్నారు. పరిశుభ్రత, పవిత్రతను కాపాడేందుకు అందరి సహకారం అవసమని తెలిపారు. రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోతున్నాయని, కొందరు వ్యక్తులు పవిత్ర ప్రదేశంలో మద్యం సేవించి, వ్యర్థాలు పారేస్తూ, భక్తులకు అసౌకర్యం కలిగిస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. కావున ఈ సాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు. దర్గా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే ప్రయత్నానికి సహకరించాలని, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు భద్రతా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

నింబస్ ఆగ్రో ఫామ్‌కు జరిమానా విధింపు

లేపాక్షి, మార్చి 4 ప్రభాతవార్త

తనిఖీ చేస్తున్న తహశీల్దార్, సిబ్బంది

నింబస్ ఆగ్రో ఫామ్

మండలంలోని చోళసముద్రం గ్రామం వద్ద వున్న నింబస్ ఆగ్రోఫామ్‌కు జరిమానా విధించినట్లు తహశీల్దార్ సౌజన్యలక్ష్మి పేర్కొన్నారు. నింబస్ ఆగ్రోఫామ్‌లో రూములతో పాటు స్విమ్మింగ్ ఫూల్, రెస్టారెంట్లు ఏర్పాటు చేయడంతో ల్యాండ్‌కన్వర్షన్ కాకపోవడంతో 339/9 సర్వేనెంబర్లు వ్యవసాయ భూమి కాకుండా వ్యవసాయేతర భూమి ఉపయోగిస్తున్నందుకు నాన్ అగ్రికల్చర్ యాక్ట్ 2006 ప్రకారం వారికి నోటీసులు జారీ చేసి 35 వేల రూపాయల జరిమానావిధించినట్లుతెలిసింది. వ్యవసాయేతరభూమి కాకుండా ఇలాంటి రెస్టారెంట్లు తదితర వాటిని నిర్వహించరాదని ఆమె పేర్కొన్నారు.

తాగునీటి పథకాలను పరిశీలించిన ఎస్ఈ

అధికారులు పర్యటిస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 4 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీలోని తాగునీటి పథకాలపై వార్డుల్లో జిల్లా ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పబ్లిక్ హెల్త్ ఆదినారాయణ, కమీషనర్ జబ్బార్‌మియా, డిఇఇ హేమచంద్రలు పర్యటించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఇఇ హేమచంద్ర మున్సిపాలిటీలోని వార్డుల్లో తాగునీటి సరఫరా సౌకర్యాలు, రానున్న ఎండాకాలంలో నీటి ఎద్దడి సమస్యను ఇఇకి వివరించారు. ఎండాకాలం నీటి ఎద్దడి పరిస్థితులను ఎదుర్కొనేందుకు అసవరమైన నీటి సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఇఒలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రాస్తారోకో చేస్తున్న దృశ్యం

గుంతకల్లు, మార్చి 4 ప్రభాతవార్త

ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భగత్‌సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం బస్టాండ్ సర్కిల్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆటో కార్మికులకు అండగా వుంటామన్న కూటమి ప్రభుత్వం మాట తప్పిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం వాహనమిత్ర కింద అందిస్తున్న 10 వేల రూపాయలను పెంచి 15 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి దాని ఊసే ఎత్తడం లేదన్నారు. ప్రైవేటు ఫైనాన్స్ యాజమాన్యాలు ఆటో కార్మికులపై వేధింపులకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. దీంతో కొంత మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వేధింపులకు పాల్పడుతున్న ఫైనాన్స్ కంపెనీల లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జిఒ నెంబర్ 21ని వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు జగదీష్, నాయకులు ఎస్‌కెఎం బాష, హరి, పాత కొత్తచెరువు వెంకటేష్, వెంకీ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

మత దూషణ చేసిన పాఠశాలపై చర్యలు చేపట్టండి.

కణేకల్లు, మార్చి 04 ప్రభాతవార్త:



చర్యలు తీసుకోవాలని కోరుతున్న ముస్లిం పెద్దలు.

మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరెస్పాండెంట్ భారతి తమ పాఠశాల విద్యార్థి పై మత దూషణ ఆడిందని వీరిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ పనికుమార్, ఎస్సై నాగమధుకు కణేకల్లు ముస్లిం సోదరులు వినతిపత్రం సమర్పించారు. ఎనిమిదో తరగతి చదువుతున్న సోహెల్ కరెస్పాండెంట్‌ని అడిగి ఇంటికి వెళ్లిన తిరిగి వచ్చినప్పుడు ఎందుకు లేటుగా వచ్చావు అని ఆ బాలుడిని దుర్భాషలాడిదని, నమాజ్ చేసుకోవాలని దూషించిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్‌లో మంటలు...

రాయదుర్గం, మార్చి 04 ప్రభాతవార్త:

పట్టణంలోని లక్ష్మి బజార్‌లో ఉన్న సెల్‌టవర్‌లో ఉన్నటుండి మంగళవారం సాయంకాలం మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా సెల్ టవర్ లో మంటలు చెలరేగడంతో ప్రజలు అందరూ ఆశ్చర్యపోయారు. ఎమైనా షార్ట్ సర్క్యూట్ అయిదా?, లేక ఎవరైనా నిప్పు పెట్టారన్న అన్న అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఒక్క సారిగా మంటలు చెలరేగడంతో సెల్ టవర్ చుట్టు నివాసం ఉంటున్న ప్రజలు భయాందోళనకు గురైయ్యారు. ఎదిఏమైనా ఇలాంటి ప్రమాదాలు జరగకుండా సెల్‌టవర్ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పేకాట రాయుళ్లు అరెస్టు 51 వేలు స్వాధీనం

గుడిబండ మార్చి 4 ప్రభాతవార్త

మండలపరిధిలోని హిరేతుర్పి గ్రామశివారులో జూదంఆడుతున్న వ్యక్తులను ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప తన సిబ్బందితో కలిసి దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు ఈసందర్భంగా ఎస్ఐరాజ్ కుళ్ళాయప్ప మాట్లాడుతూ హిరేతుర్పి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 51 వేలు రూపాయలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈ దాడుల్లో ఎఎస్ఐ రమణ, కానిస్టేబుల్స్ నాగేష్, మహమ్మద్ రఫీ, జగన్నాథ నాయక్ పాల్గొన్నారు.

గవిమఠం బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణ 'గజలక్ష్మి'

- టుంకూరు శాఖా మఠం నుండి ఉరవకొండకు చేరిన ఏనుగు
- వీధుల్లో తిరుగుతున్న ఏనుగుకు తినుబండాలందిస్తున్న ప్రజలు

ఉరవకొండకు చేరిన మఠం ఏనుగు (గజలక్ష్మి)ను చూస్తున్న ప్రజలు

ఉరవకొండ, మార్చి 4 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానానికి చెందిన ఏనుగు (గజలక్ష్మి) పట్టణంలో విహరిస్తూ అందరినీ ఆకట్టుకొంటోంది. ఏడాదికొకసారి జరిగే గవిమఠంలో వెలసిన చంద్రమౌళీశ్వరస్వామివార్ల బ్రహ్మోత్సవాలకు కర్నాటక రాష్ట్రం టుంకూరు శాఖా మఠం నుండి గజలక్ష్మిని ఇక్కడికి తీసుకురావడం ఆనవాయితీగా వస్తోంది. మంగళవారం నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన క్రమంలో ఏనుగు మఠానికి చేరుకొని పట్టణ వీధుల గుండా విహరించగా పిల్లలు, పెద్దలు దాన్ని చూసి ఆనందంతో కేరింతలు కొడుతున్నారు. ఏనుగుకు ఆహార పదార్థాలు అందించి తొండంతో ఆశీర్వాదం పొంది సంబ్రమాశ్చర్యానికి లోనవుతున్నారు. అడవులు, టీవీలు, సినిమాలు, సర్కసులు, జూలలో కనిపించే ఏనుగు కళ్లముందర తిరుగుతుంటే ప్రజలు దాన్ని చూడటానికి ఎగబడ్డారు. గవిమఠం సంస్థానానికి వాహన సౌకర్యంగా మైసూరు రాజ కుటుంబం నుండి వంశపారంపర్యంగా ఏనుగు అందుతుండగా అది ఆడ ఏనుగు కావడంతో దాన్ని గజలక్ష్మి అని ముద్దుగా పిలుచుకుంటారు. బ్రహ్మోత్సవాల అనంతరం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి టుంకూరులోనే ఉంటుండటంతో ఏనుగును అక్కడే ఉంచడం ఆనవాయితీగా వస్తోంది.

కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పించండి

- ఆశ డే కార్యక్రమంలో రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని

ఉరవకొండ, మార్చి 4 ప్రభాతవార్త

ఆశ డే కార్యక్రమంలో మాట్లాడుతున్న పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని

కీటక జనిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ పావని అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో మంగళవారం ఆశ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వివాహ వయస్సు, పోషకాహారం, టీనేజ్ ప్రెగ్నెన్సీల నివారణ, ప్రెగ్నెన్సీ కిట్ల పంపీణీ, వడదెబ్బ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ బాల్య వివాహాలు ఎక్కడా జరుగకుండా చూద్దామని, అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు వయసు నిండిన తరువాతే పెళ్లి చేయాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలు చేస్తే అమ్మాయి, అబ్బాయి తల్లిదండ్రులకు రెండేళ్లు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తారన్నారు. బాల్య వివాహాలవల్ల తల్లి శారీరక, మానసిక అనారోగ్యంతో బాధపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పుట్టబోయే పిల్లలలో చనిపోయి పుట్టడం, తక్కువ బరువుతో పుట్టడం, పుట్టాక మరణించడం లాంటివి జరుగుతాయన్నారు. ఎండలు మండిపోతున్న దృష్ట్య ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించేలా సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ, మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

బైరసముద్రం చౌకదుకాణం తనిఖీ నిర్వహించిన తహసీల్దార్ సుమతి

బ్రహ్మ సముద్రం.మార్చ్.4. ప్రభాతవార్త

చౌక దుకాణంలో తనిఖీ చేస్తున్న తహసిల్దార్

మండల పరిధిలోని బైరసముద్రం గ్రామంలోని ప్రభుత్వ చౌక దుకాణం నెంబర్ 16బ్రహ్మ సముద్రం మండల తహసీల్దార్ అర్ సుమతి తనికి నిర్వహించారు. ఈ సందర్భంగా స్టోర్ కు వచ్చిన స్టాకు ను పరిశీలించి నిత్యావసర వస్తువులను ప్రజలకు సక్రమంగా పంపిణీ చేయాలని స్టాక్ బోర్డు పెట్టాలని నిలువలు బోర్డు నందు కనపరచాలని.రోజు వా రి స్టాక్ రిజిస్టర్ నందు ఎప్పటికప్పుడు నమోదుచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో.తహసీల్దార్ సుమతి.సి హెచ్ డి టి.అర్ ఐ నాగిరెడ్డి.వి ఆర్ ఓ నాగరాజు పాల్గొన్నారు.

చనిపోయిన గొర్రెలను పరిశీలించిన ఎంపీపీ

చనిపోయిన గొర్రెలను పరిశీలిస్తున్న ఎంపీపీ కన్వీనర్

బ్రహ్మసముద్రం మార్చి 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని ముద్దలాపురం గ్రామానికి చెందిన ఎరుకల రామన్నకు చెందిన 24 జీవాలు పంటకు పిచికారి చేసిన విష ద్రావణం తాగి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి. వైసీపీ మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి చనిపోయిన గొర్రెలను పరిశీలించారు అనంతరం రైతుకు జరిగిన అన్యాయానికి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.

నేడు పెంజేరు సిద్ధేశ్వర స్వామి హుండీ లెక్కింపు

అమరాపురం మార్చి 4 ప్రభాతవార్త

అమరాపురం మండలం హేమావతి గ్రామములో వెలసిన శ్రీ హేంజేరు సిద్ధేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల స

03ATP04_03ATP04.qxd 04-03-2025 PM 11:04 Page 1

నిదురోతున్న గ్రామపంచాయతీ వ్యవస్థ

- గ్రామస్వరాజ్యం అంటున్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరేనా..? - నేటికీ గ్రామపంచాయతీ బోర్డులపై దర్శనమిస్తున్న బదిలీ అధికారుల పేర్లు

పామిడి, మార్చి 04 ప్రభాతవార్త

ప్రజల సంక్షేమం ధ్యేయంగా గ్రామాల్లో పరిపాలనను కొన సాగి స్తాం.. గ్రామస్వరాజ్యాన్ని తీసుకొస్తాం.. గ్రామీణాభివృద్ధే లక్ష్యం అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకెళ్తున్నప్పటికీ అధికారుల పర్య వేక్షణ కొరవడటంతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చంద ంగా తయారైందన్న అభిప్రా యాలు వ్యక్తమవుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో ఏర్పడ్డ గ్రామపం చాయతీల పాలకవర్గాల కొనసాగు తుం డగా ప్రస్తుతం ఏర్పడ్డ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అధికార యంత్రా ంగం ప్రజాప్ర తినిధులకు సహాయ నిరాకరణ చేస్తుండటం అధికార కూటమి ప్రభుత్వంకు చెందిన పార్టీల నాయకుల పెత్తనం పెరిగి పోవటం కారణంగా సంబందిత అధికారులు కూడా వారికే వంతన పాడుతుండటం ఫలితంగా మండలంలోని పలు గ్రామపంచాయతీల కార్యాలయాలు తెరు చుకోక అసాంఘీక కార్యకళా పాలకు మారుతున్నాయన్న విమర్శలు గుప్పు మంటున్నాయి. ఇక్కడ విధులు నిర్వహిస్తూ అధికారులు బదిలీపై వెళ్ళి నప్ప టికీ ఇప్పటికీ గ్రామపంచాయతీల భవనాల బోర్డులపై ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న అధికారుల పేర్లు కాకుండా బదిలీ అధికారుల పేర్లే దర్శన మి స్తున్న క్రమంలో అసలు పంచాయతీ వ్యవస్థ ఉందా.. అన్న అనుమానాలు రేకేత్తుతున్నాయి.

అధికారులంతా సచివాలయాల్లో విధులు నిర్వహించటానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుండగా గ్రామపంచాయతీల కార్యదర్శులు మండల ప్రజాపరిషత్ కార్యాలయం, ఇతర ప్రాంతాలకు పరిమితం అవుతు న్నారన్నది పలువురి వాధన. వివిధ ప్రాంతాల్లోని గ్రామపం చాయతీ కార్యా లయ భవ నాలు తెరుచు కోకపోవటం కొన్ని అసాంఘీక కార్యాకళాపాలకు నిల యంగా మారుతుండటం నేటికీ భవనాల బోర్డుపై బదిలీపై వెళ్ళిన అధికా రుల పేర్లే దర్శనమిస్తుండటంతో గ్రామపంచాయతీ వ్యవస్థ నిదురోతుం దనటానికి నిదర్శనంగా మారుతోంది. స్వతంత్ర్య భారత దేశంలో ప్రతిపౌరు డు ఎలా ంటి సమాచారాన్నైనా అధికారుల ద్వార తెలుసుకునేందుకు సమా చారహక్కు చట్టాన్ని తీసుకురావటం, దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుకెళ్తోందన్న ప్రచారం ఊపందుకుంటున్న తరుణంలో గ్రామపం చా యతీ కార్యాలయాల బోర్డులపై బదిలీపై వెళ్ళిన అధికారుల పేర్లే దర్శన మిస్తుండ టం కారణంగా

సోరకాలయపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఇదే.

గ్రామపంచాయతీ భవనం బోర్డుపై ఇప్పటికీ బదిలీ అధికారుల పేర్లే దర్శనమిస్తున్న దృశ్యం

తామెవరికి విన్నవించుకోవాలో తెలియక పలువురు సతమ తమవుతుండటం ద్వార అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చి నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం ఎంపిడ ఓగా తేజోష్ణ, ఈ ఓఆర్‌డిగా కృష్ణకుమార్‌లు విధులు నిర్వ హిస్తుండగా ఎంపిడిఓ జలజాక్షి ఐదేళ్ళ క్రితం ఈఓఆర్‌డి శశికళ ఇటీవల బది లీపై వెళ్ళిన విషయం అందరికీ తెలిసిందే. ప్రభుత్వాలు అడ్మినిస్ట్రేషన్ వ్య వస్థ నడుస్తున్న నేపద్యంలో తామింతే అన్నట్లు వ్యవహ రిస్తూ గ్రామపం చాయతీలను పర్యవేక్షించాల్సిన సంబందిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరి స్తుండటంతో ప్రభుత్వాల లక్ష్యం నీరుగారు తోందని పలువురు వాఖ్యాని స్తుండటం గమనార్హం. సోరకాయలపేట గ్రామపంచాయతీ కార్యా లయ బోర్డుపై బదిలీపై వెళ్ళిన అధికారుల పేర్లనే ఇప్పటికీ ముద్రించి ఉండ టం దర్శనమిస్తుండటం అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తోంది. ఇప్పటికైనా సంబందిత అధికారులు గ్రామపంచాయతీ కార్యాల యాలపై దృష్టిని కేంద్రీకరి ంచి పంచాయతీల కార్యదర్శులు గ్రామాల నుండి విధులను నిర్వర్తించే విధంగా చర్యలు చేపడుతూ వారంతా సకాలంలో కార్యాలయాలకు వెళ్తున్నారా.. అంటూ నిత్యం పర్యవేక్షణ చేపట్ట గలుగుతే ప్రభుత్వాల లక్ష్యం కొంతవరకైనా నెరవేరే అవకాశముందని లేనిపక్షంలో అభివృద్ధి కనుమరు గయ్యే ప్రమాదముందని గ్రామీణులు వాపోతున్నారు. మరి అధికారులు ఆది శగా చర్యలు చేపడుతారా.. షరా.. మామూలే.. అంటూ వ్యవహరిస్తారా.. అన్నది తేలాల్సి వుంది.

ఇళ్ల స్థలాల కోసం కదం తొక్కిన మహిళా లోకంఎన్నికల వాగ్దానాన్ని విస్మరిస్తే మహిళలే సాగనంపుతారు.... గుర్తుంచుకో బాబూ

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ హెచ్చరిక

అనంతపురం మార్చి 4 ప్రభాతవార్త

గత ఎన్నికల సందర్భంగా అధికార దాహంతో పేదలకు ఇంటి జాగా తో పాటు నిర్మాణం ఖర్చు కోసం రూ. ఐదు లక్షలు అధికారాన్ని చేపట్టిన వెంటనే గ్రామ, పట్టణాలలో నివశించే పేదలకు ఇచ్చి ఆదు కొంటామని చెప్పిన వాగ్దానము అధికారము చేజింక్కించుకొని తొమ్మిది నెలలు గడుస్తున్నా రాష్ట్రంలో ఎక్కడా పేదలకు స్థలాలు ఇచ్చినట్లు దాఖలాలు లేవని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై తీవ్ర విమర్శ చేశారు. మం గళవారం రాప్తాడు నియోజకవర్గ సిపిఐ ఆధ్వర్య ంలో అనంత పురం ఆర్డీఓ కార్యాలయం ముందు జరిగిన ధర్నా కార్యక్రమానికి వేలాది పేద లు ఇంటి జాగా కోసం తరలి వచ్చిన వారినుద్దేశించి జగదీష్ మాట్లా డు తూ గత ఎన్నికల సందర్భంగా పేదలకు ఇచ్చిన వాగ్దానాన్ని ము ఖ్యమ ంత్రిగా అమలు చేయాలనే ప్రధాన డిమాండు చేశారు. నగరాలలో ఇళ్లు లేని నిరుపే దలకు పట్టణాల్లో రెండు, గ్రామాల్లో మూడు సెంట్లు ప్రకారము అం దచేయ కుండ విస్మరిస్తే మహిళలే ఇంటికి సాగనంపుతారని జగదీష్ హెచ్చ రించారు. అదే విధంగా కూడు, గుడ్డ, నీడ నినాదంతో సిపిఐ నిరం తరము పేదల పక్షాన పోరాటం చేస్తుందని ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పేదల పక్షాన సిపిఐ చేపట్టిన ఈ పోరాటానికి మహిళలు స్వచ్ఛందంగా తండోప తండా లుగా ధర్నా కార్యక్రమానికి తరలి వస్తున్నారన్నారు.సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జా ఫర్ మాట్లాడుతూ వేల మందితో పేదోళ్లు ఇంటి స్థలము, పక్కా ఇంటి నిర్మాణం కోసం సిపిఐ పిలుపును అందుకొని వచ్చారంటే ఇంటి సమస్య ఏ స్థాయిలో ఉందో ప్రభుత్వం అర్థం చేసుకోవాలని గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి తెలుగుదేశం పార్టీ పేదలకు బలమైన భరోసా ఇచ్చిందని పట్టణ ప్రజలకు రెండు సెంట్ల నివేశ స్థలం ఇచ్చి పక్కా ఇంటి నిర్మాణం చేపడతామని పల్లెల్లో మూడు సెంట్ల స్థలం ఇస్తామని నమ్మ బలికిందన్నారు. అధికా రంలోకి వచ్చాక కూడా ప్రతి కేబినెట్ మీటిం గ్‌లో పేదవా ళ్ళను గుర్తించి పక్కా ఇంటి నిర్మాణం చేపడతా మని రాజకీ యాలకు అతీతంగా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే క్షేత్రస్థాయిలో రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది ముందుకు సాగడం లేదని జాఫర్ ఆవేదన చెందారు. జగన్మో హన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వున్న హయా ంలో రాష్ట్రవ్యాప్తంగా 33 లక్షల మందికి ఇళ్ల స్థలాల పట్టాల కాగితాలు పంపిణీ చేశారు. పట్టణాల్లో కేవలం

ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

ఒ కసెంటు గ్రామాల్లో ఒకటిన్నర సెంటు చొప్పున ఇవ్వడం జరిగింది. నిర్మా ణానికి రూ. లక్షా ఎనభై వేలు మాత్రమే ఇచ్చారని ఆ మెత్తం ఎందుకూ సరిపోతుందని జాఫర్ పేర్కొన్నారు. పేదవాళ్లందరికీ ఇంటి స్థలం దక్కేదాకా కమ్యూనిస్టు పార్టీ తోడుగా ఉంటుందన్నారు. అర్జీల రూపంలో ప్రజల నుంచి తీసుకున్న ఫిర్యాదులను సంబంధిత అధికారులకు చేర్చి న్యాయం జరిగేదాకా మీ వెంట ఉంటామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున భరో సా ఇచ్చారు. అనంతపురం మండలంలోని సోమలదొడ్డి సర్వే నెం. 113 3జి, ఇంద్రజిప్తా నగర్, రాచానపల్లి తదితర ప్రాంతంలో ఇప్పటికే గుడిసెలు వేసుకొని 15 సవంత్సరాలుగా కాపురము ఉంటున్న పేదలకు ఇంటి పట్టాతో పాటు ఇల్లు నిర్మాణం కోసం రూ.ఐదు లక్షలు మంజూరు చేయాలని మళ్లి కార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో పేదల తరుపున ఇచ్చిన అర్జీలను ఎమ్మెల్యేలు ,రెవెన్యూ ,హౌసింగ్ ,మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని లబ్ధిదారు గుర్తించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమానికి రాప్తాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పి.రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీశైలం రాజేష్ గౌడు, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కుళ్లాయి స్వామి, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వి.కె.కృష్ణుడు, రైతు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.వన్నారెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి మేకల రమేష్, మండల సహాయ కార్యదర్శి జి నరేష్, సహాయ కార్యదర్శి ఎం.చలపతి రాప్తాడు మండల నాయకులు ఏ.ధనుంజయ నియోజకవర్గ కార్యదర్శి సి.రాజు, జి.దుర్గాప్ర సాద్ ,తిరుపాల్, నాయక్, మనీల వెంకటరాముడు, బుల్లె నాగేష్, అజయకుమార్, జి.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి..కమాండెంట్ ప్రభూ

బుక్కరాయసముద్రం మార్చి 4 ప్రభాతవార్త

క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి గ్రామీణ ప్రాంతల్లో ఉన్న విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి క్రీడలు మానసిక ఉల్లాసంగా ఉండుట కొరకు తోడ్పుతాయని 14వ బెటాలియన్ కమాండెంట్ ప్రభూకుమార్ అన్నా రు. మంగళవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని జంతు లూరు గ్రామ సమీపంలో ఉన్న 14వ పోలీసు బెటాలియన్‌లో రాష్ట్రంలో ఆంధ్రప్ర దేశ్ స్పెషల్ పోలీసు సిబ్బందికి జోనల్ వైజ్ క్రీడలు జరుగుచున్న సంద ర్భంలో బెటాలియన్ కమాండెంట్ ప్రభూకుమార్, అడిషనల్ కమాం డెంట్ కేశవరెడ్డి చేతులమీదుగా అనంతపురం రూరల్ మండలంలోని చియ్యే డు గ్రామానికి చెందిన బండి గోపాల్ కు పోలీసు సిబ్బంది విధులలో మానసి క ఒత్తిడికి గురువుతున్న సందర్భంగా క్రీడల్లో మానసిక ఉల్లాసంగా ఉండుట కొరకు పోలీసు సిబ్బందిని ప్రో త్సహించడానికి క్రికెట్ కిట్‌ను అందించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో ఏపిజెఎసి అమరా వతి వైర్మ్‌న్ రెవెన్యూ సంఘం అధ్య క్షుడు దివాకర్ రావు ,ట్రెజరర్ పునీత్‌బాబు, బెటాలి యన్ పోలీ సూఫీసర్స్ అసోసియేషన్ సం ఘం అధ్యక్షుడు పెద్దయ్య, వైస్ ప్రసిడెంట్ శ్రీనివాస్‌రావు తది తరులు పాల్గొన్నారు.

గోపాల్ కు క్రికెట్ కిట్‌ను అందిస్తున్న కమాండెంట్ ప్రభూకుమార్

ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

అనంతపురం, మార్చి 4 ప్రభాతవార్త

ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తిగిగేది జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి రాష్ట్ర ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు, ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల్లో ఉన్న ఆటో కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు, కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఆటో కార్మికునికి రూ.15 వేలు వాహన మిత్ర వెంటనే ఇవ్వాలన్నారు,కార్మికులకు ఇబ్బంది కలిగించేవిధంగా ఉన్న జిఓ నెం 21,31 లను వెంటనే రద్దు చేయాలన్నారు,కేంద్ర ప్రభుత్వం ఏమి చెప్పినా తానా అంటే తందానా అం టూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోం దన్నారు,విపరీతంగా చలానాలు పెంచి కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు,ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికుల అభివృద్ధికి తోడ్ప డాలన్నారు,కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 849 గెజిట్ ను వెంటనే రద్దు చేయాలన్నారు, ఇప్పటివరకూ పెండింగ్ లో ఉన్న చలానాలను రద్దు చేయాలన్నారు, ఈ కార్య క్రమంలో తిగిగేది జిల్లా అధ్య క్షులు రాజేష్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ఆటో యూని యన్ జిల్లా అధ్యక్షులు రాజు,జిల్లా ఉప ప్రధాన కార్య దర్శి కృష్ణా నాయక్,నగర అధ్యక్షు లు దుర్గా ప్రసాద్ ,నాయకులు రమణ నాయక్,రఘు, నరసింహ,భాషా, షర్మాస్, హస్మత్ బీ,గోవింద్ నాయక్,ఓబులేసు, ఆది, బాబు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న ఆటో డ్రైవర్ కార్మికులు

ఉపాధి పనులు నిజాయితీతో చేపట్టాలి : ప్రాజెక్టు డైరెక్టర్ సలీం భాష పిలుపు

రాప్తాడు రూరల్ మర్చి 4 ప్రభాత వార్త :

రాప్తాడు మండలంలో ఉపాధి పనుల నిర్వహణపై ప్రాజెక్టు డైరెక్టర్ సలీం భాష గారు కీలక పిలుపు ఇచ్చారు. అధికారులు, కూలీలకు జీవనోపాధి కల్పించేందుకు అన్ని పనులు నిజాయితీగా చేపట్టాలని సూచించారు. మంగళ వారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజా వేదిక సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా, మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో 1,626 ఉపాధి పనులు చేపట్టి నట్టు సలీం భాష గారు తెలిపారు. మొత్తం రూ. 1.20 కోట్లు నగదు మం జూరు చేసి, వాటిలో రూ. 4,77,159 నగదు రికవరీ చేయడం జరిగినట్లు ఆయన చెప్పారు. చివరగా, రూ. 22,000 ఫినాలిటీ నమోదు చేయబడి నట్టు పేర్కొన్నారు. సిబ్బంది 100 ఉపాధి పనులు చేయించి ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఏపీ డిలు సుధాకర్ రెడ్డి, చెన్నకేశ వులు, అంబుడ్స్ మాన్ శివారెడ్డి, ఎంపీడీ వో విజ యలక్ష్మి, ఏపీ ఓ సావిత్రి, ఈసీ మురళి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. ప్రాజెక్టు డైరెక్టర్ సలీం భాష గారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి, పర్యవేక్షణలో అన్ని పనులు నిష్పాక్షికంగా, సమగ్రంగా చేయాలని కోరారు. ప్రతి ఉ ద్యోగి, అధికారులు, సిబ్బంది ప్రభుత్వ లక్ష్ యాలను చేరుకునేందుకు తమ ప్రయ త్నాలను కొనసాగిం చాలని ఆయన తెలియజేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో సమాచార హక్కు చట్టంపై అవగాహన

అనంతపురం న్యూటౌన్, మార్చి 4 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత అధ్యక్షతన మంగళవారం సమాచార హక్కు పరిరక్షణ సంఘం ఆధ్వ ర్యంలో సమాచార హక్కు చట్టంపై డిగ్రీ విద్యార్థుళతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ఎ.హాన్నూరప్ప, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎండి ఇమామ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టంపై విద్యార్థిని, విద్యార్థులకు, అధ్యాపకులకు అవగాహన కల్పించారు. తరువాత సందేహాలను నివృత్తి చేశా రు. అనంతరం సమాచార హక్కు చట్ట పుస్తకాలను, రాజ్యాంగ పుస్తక ముల ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యా ర్థులకు, అధ్యాప కులకు ఉచితంగా కరపత్రాలను పంపిణీ చేయడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఎం.బాబాఫకృద్దీన్, డా.ఎన్. రసూల్, కె.పుణ్యవతి, కుమారి వి.ఫిరోజ, వి.రమాదేవి, ఎం.జైను బేగం, ఎం.సురేంద్ర, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా డ్రైవర్ మృతి

శింగనమల, మార్చి 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆనందరావు పేట గ్రామానికి చెందిన వీరనారాయణ (50) మంగళవారం కల్లూరు నుంచి తరిమెల ఆటోనడుపుకుంటూ వస్తుండగా కల్లుమడి, తరిమెల మధ్యలో తన ఫోన్ రింగు కావడంతో ఫోన్‌వైపు చూడగా వాహహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలోకి మూడు రౌండ్లు పల్టీ కొట్టడం జరిగింది. డ్రైవర్ వీరనారాయణ అక్కడికక్కడే మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారని బంధువులు తెలిపారు.

ఆటో ప్రమాదంలో మృతి చెందిన వీర నారాయణ దృశ్యం

10వ తరగతి విద్యార్థులకు అందుబాటులో హాల్‌టికెట్

అనంతపురం న్యూటౌన్, మార్చి 4 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో గుర్తింపు పొందిన అన్ని యాజమాన్యముల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మార్చి 17 నుంచి నిర్వహించే 10వ తర గతి రెగ్యులర్/తప్పిన విద్యార్థులు హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లో కానీ వాట్సాప్ 9552300009 ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని డిఇఓ ఒకప్రటన ద్వారా తెలిపారు. విద్యార్థుల పేరు, పుట్టిన తేది, మీడియం, ఫోటో సంతకం వంటి వి ఏవైనా తప్పుగా నమోదు చేసి ఉంటే ప్రధానోపాధ్యాయులకు వెంటనే తెలియజేయానలి ఆయన తెలిపారు.

కిటక జనిత వ్యాధులను గుర్తించాలి

- డాక్టర్ శివకృష్ణ

మాట్లాడుతున్న డాక్టర్ శివకృష్ణ

కార్యక్రమానికి హాజరైన ఆశా కార్యకర్తలు

రాప్తాడు, మార్చి 4 ప్రభాతవార్త

రాప్తాడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఎం.శివకృష్ణ ఆధ్వర్యంలో ఆశ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలం లోని 16 గ్రామ పంచాయితీల నుంచి ఆశ కార్యకర్తలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఆశ కార్యకర్తలకు డాక్టర్ శివ కృష్ణ వడదెబ్బ గురించి అవగాహన కల్పించారు. కీటక జనిత వ్యాధుల గురించి వివరంగా చెప్పారు. జ్వరము సర్వే చేసే విధానము, మలేరియా, డెంగ్యూ వ్యాధులు వచ్చినప్పుడు చేయవలసిన పనులు, తీసుకొనవలసిన, జాగ్రత్తలు గురించి వివరంగా చెప్పారు. హౌస్ ఇండెక్స్, కంటైనర్ ఇండెక్స్, బ్రూటల్ ఇండెక్స్ గురించి తెలియ చేశారు. క్రిమి సంహారక మందులు వాడే విధానం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఓబులు సిహెచ్ఓ శివప్రసాద్, మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, మలేరియా సూపర్‌వైజర్ శ్రీధర్‌మూర్తి, సూపర్‌వైజర్‌లు నరసింహా, అరుణ, ఎల్‌టి శ్రీధర్ మూర్తి, సూపర్‌వైజర్‌లు నరసింహా, అరుణ, ఎల్‌టి శ్రీధర్‌బాబు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మెడికల్ పీజీ ఫలితాల్లో అనంతపురం వైద్యశాల కు

ర్యాంకుల పంట - వివిధ విభాగాల్లో 8 ర్యాంకుల కైవసం

అనంతపురం వైద్యం మార్చి 4 ప్రభాతవా ర్తఅనంతపురం వైద్య కళాశాలకు చెందిన పోస్ట్ గ్రాడ్యు యేట్ విద్యార్థులు యూని వర్సిటీ మెడికల్ పీజీ ఫలితాల్లో ర్యాంకుల పంట పండించారు గత ఏడాది మాదిరే పీజీ గైనకాలజీలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకును డాక్టర్ సుశోభిత కైవసం చేసు కుంది. ఇదే విభాగంలో రాష్ట్రస్థాయి మూడో ర్యాంకును డాక్టర్ అమృత సాధించగా, డెర్మటాలజీ విభాగ ంలో డాక్టర్ శివాని, డాక్టర్ నిహారి కలు మొదటి రెండు ర్యాంకులు సాధించారు. ఫార్మకాలజీ విభాగం నుండి డాక్టర్ సాగరిక రెండో ర్యాంకు, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం నుండి డాక్టర్ హర్షిత రెండవ ర్యాంకు, మైక్రోబయాలజీ విభాగంలో డా.యల్లం నాయుడు మొదటి ర్యాంకును సాధించాడని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు తెలిపారు .తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు

ర్యాంకులు సాధించిన విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు)

కక్కలపల్లి కాలనీ గ్రామంను పరిశుభ్రంగా ఉంచుతాం.

కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ I పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా.

అనంతపురం రూరల్, మార్చి 04 ప్రభాతవార్త :

అనంత రూరల్ మండలం కక్కలపల్లి గ్రామంను పరిశుభ్రం గా ఉంచుతామని కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయితీ కార్యదర్శి యు.హిద యతుల్లా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిస రాలు పరిశుభ్రత సమస్య తలెత ్తకుండా తగు చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు గ్రామంలోని వీధులు శుభ్రం చేసి పరిసరా లను పరిశుభ్రంగా ఉంచాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించడంతో ఆమె ఆదేశాల మేరకు కక్కలపల్లి కాలనీ గ్రామపంచాయతీ లోని ఎప్పటికప్పుడు డ్రైనేజీ కలువులు, వీధులు శుభ్రం చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చీరలు చేపట్టడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి పవన్ కుమార్,పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కక్కలపల్లి కాలనీ లో వీధులను శుభ్రం చేయిస్తున్న దృశ్యం.

ఘనంగా కామ్రేడ్ పోతన్న వర్ధంతి వేడుకలు

శింగనమల, మార్చి 4 ప్రభాతవార్త

కామ్రేడ్ కొండపల్లి పోతన్న 5వ వర్ధంతి వేడుకలు మంగళ వారం మండల పరిధిలోని చిన్న జలాల పురం గ్రామంలో స్తూపం వద్ద వారి కుటుంబ సభ్యులు, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయనకు నివాళులు అర్పిం చారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడు తూ.. కామ్రేడ్ పోతన్న మరణించి ఐదు సంవత్సరాలైనా ఆయన జ్ఞాపకాలు చేసిన పోరాటాలు నిత్యం ప్రజల స్మృతుల్లో ఉన్నాయన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా పేదలకు పక్కాగృహాలు, ఇంటి పట్టాల కోసం ముందుకు వెళ్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నాగమునెమ్మ, చంద్రశేఖర్, రాము, కళ, ఎపి రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధుయాదవ్, చేనేత మండల కార్యదర్శి మధు, నారప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ పోతన్నకు నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు

టిడిపి కార్యకర్త నీరుగంటి గుర్రప్ప మృతి

శింగనమల, మార్చి 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని టిడిపి సీనియర్ నాయకులు నీరుగంటి గు ర్రప్ప మంగళవారం మృతి చెందారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, పి.అబ్దుల్ జీలాన్, సి.వెంకటేష్, ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. 1982 నుంచి 2025 వరకు క్రియా శీలక కార్యకర్తగా పార్టీకి ఎంతో సేవలు చేశారని, ఆయన మృతి టిడిపికి తీరని లోటన్నారు. ఆయనకు నివాళులు అర్పించిన వారిలో సి.వెంకటేష్, బెస్త పాపన్న, బెస్త కృష్ణమూర్తి, బెస్త నాగరాజు, విజయ్‌కుమార్, సి.నాగరాజు, జడేజా, ఎం.సూర్యప్రకాష్, ముంతా వెంకటేష్, మునికుమార్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

నీరుగంటి గుర్రప్ప (ఫైల్‌ఫోటో)

నార్పల మండలంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు.

నార్పల:మార్చి 04 ప్రభాతవార్త: నార్పల మండల కేంద్రంలో మంగళవారం విద్యాశాఖ కార్యాలయంలో బాల్య వ

04ATP04_04ATP04.qxd 04-03-2025 PM 10:52 Page 1

పుట్టపర్తికి రావాలని కెనడా మాజీ మంత్రిని ఆహ్వానించిన పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, మార్చి 4, ప్రభాతవార్త

సత్యసాయి నూరవ జయంతి వేడుకలకు ప్రశాంతి నిలయానికి రావాలని కెనడా దేశ మాజీ మంత్రి లీల సాహిర్ అహమద్ ను శాసనసభ్యులు పల్లె సిం ధూర రెడ్డి ఆహ్వానించారు. మంగళవారం శాసనసభకు విచ్చేసిన కెనడా దేశ సాంస్కృతిక మహిళా సాధికారిక మాజీ మంత్రిని పల్లె సింధూర రెడ్డి మర్యా దపూర్వకంగా ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ ఏడాది నవంబరులో జరిగే సత్యసాయి శతజయానికి ఉత్సవాలకు రావాలని కోరా రు. సత్యసాయికి ప్రపంచవ్యాప్తంగా సేవాసమితులు ఉన్నాయన్నారు. ఆధ్యాత్మిక బోధనలతో పాటు మానవాళికి విద్య, వైద్య, త్రాగునీరు అందిం చారని గుర్తు చేశారు. ఈసారి జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని ప్రపంచవ్యాప్తంగా దాదాపు పది లక్షల మంది పుట్టపర్తికి రాను న్నారని కెనడా మాజీ మంత్రికి పల్లె వివరించినట్లు పేర్కొన్నా రు. సత్యసాయి అంటే తన కెంతో ఇష్టమని తప్పకుండా ఆ ఉత్సవాల్లో పాల్గొనటానికి కెన డా దేశ మాజీ మంత్రి తెలి పిన ట్లు సింధూర రెడ్డి పేర్కొన్నారు.

కెనడా మాజీ మంత్రితో పల్లె సింధూర రెడ్డి

తాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఇ పార్కును ఏర్పాటు చేయాలి

- వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 4 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మంగళవారం ఫించన్లపై ఎస్ఒపి, తాగునీటి సరఫరాకు సంబంధించి వేసవి కార్యాచరణ ప్రణాళిక, సానుకూల ప్రజా అవగాహన, ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఎంఎస్ఎంఇ పార్కులు, ఫీడర్ లెవల్ పోలరైజేషన్ స్కీమ్‌కు ప్రభుత్వ భూమి కేటాయింపు, ఎంఎస్ఎంఇ సర్వే, తదితర అంశాలపై డిఆర్ఒ, ఆర్డీఒలు, మున్సిపల్ కమీషనర్లు, డిఎల్‌డిఒలు, ఎంపిడిఒలు, ఆయా శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి సరఫరా సమస్యలు తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పర్యటన చేయాలని ఆదేశించారు. వేసవిలో తాగునీటి సమస్యల పరిష్కారం కోసం ప్రతి మున్సిపాలిటీకి, మండలాలకు డబ్బులు ఇవ్వడం జరిగిందని క్షేత్రస్థాయిలో అధికారులు తాగునీటి సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నీటి సమస్యలున్న ప్రాంతాలను గుర్తించి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దీపం-2 పథకం కింద ఏజెన్సీలు, డెలివరీ బాయ్స్‌తో జాయింట్ కలెక్టర్, జిల్లా సివిల్‌సప్లై అధికారి సమావేశం నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో డెలివరీ బాయ్స్ ప్రవర్తన బాగుండేలా చూడాలని, గ్యాస్ డెలివరీ తీసుకున్నా సబ్సిడీ డబ్బులు ఎందుకు జమ కావడం లేదో పరిశీలిం చాల న్నారు. క్షేత్రస్థాయిలో సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లు పనిచేయకపోతే వాటిని పనిచేసేలా చర్యలు తీసుకోవా లన్నారు. నియోజ వర్గానికి ఒకటి చొప్పున ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నియోజకవర్గానికి ఒక పార్కును తయారు చేయాలని, ఒక పార్కుకు 100 ఎకరాల భూమి అవసరం అవుతుందని ఇందుకు క్షేత్రస్థాయిలో అవసరమైన భూమిని గుర్తించాలన్నారు. జిల్లాలో ఎంఎస్ఎంఇ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం జిఎస్‌డబ్ల్యుఎస్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. సచివాలయం ఉద్యోగులు బయోమెట్రిక్ అటెండెన్స్ పూర్తిగా వేయాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

పది పరీక్షలు పగడ్బందీగ నిర్వహించాలి - ఆర్జెడి శామ్యూల్

పది పరీక్షల నిర్వహణపై ఓరియంటేషన్ శిక్షణ ప్రోగ్రాం - మౌలిక వసతులతో కూడిన ఏర్పాట్లు పూర్తి చేయాలి

కొత్తచెరువు.మార్చి 04 ప్రభాతవార్త.

జిల్లాలో మార్చి 17వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి ప బ్లిక్ పరీక్ష లకు మౌలిక వసతులతో కూడిన ఏర్పాట్లు పూర్తి చేసి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కడప ఆర్జెడి శామ్యూల్ విద్యాశాఖ అధికారులు ఆదేశిం చారుశ్రీ సత్య సాయి జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరానికి మార్చి17 నుంచి జరగనున్న 10వ తరగతి రెగ్యులర్ మరియు ఓపెన్ స్కూల్ పబ్లిక్ పరీక్షలు పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరెండెంట్స్ డిపార్ట్మెంటల్ ఆఫీస ర్స్ మరియు మండల విద్యాశాఖ అధికారులకు మంగళవారం బుక్క పట్నం డైట్ కళాశాల నందు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమము డీఈవో జి కృష్ణప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప రీజిన ల్ డైరెక్టర్ శ్యామ్యూల్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా విద్యార్థులకు అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశిం చారు పరీక్షలు నిర్వహణ యందు ఇటువంటి సమస్య లకు తావు లేకుండా పగడ్బ ందీగా పరీక్షలు నిర్వహి ంచా లని చీఫ్ సూపర్డెంట్ డిపార్ట్ మెంట్ ఆఫీసర్స్‌కు పలు సూ చనలు సలహాలు తెలి యజే శారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి కృష్ణప్ప, పెనుగొండ ఉప విద్యాశాఖ అధికారి పద్మప్రియ ఏడి రామకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ ఆఫీసర్ లాజర్, డి సి ఈ బి భాస్కర్ రెడ్డి డైట్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓరెంటేషన్ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్జెడి శామ్యూల్

వైభవంగా ప్రారంభమైన చంద్రమౌళీశ్వరుని బ్రహ్మోత్సవాలు

- కంకణధారణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

- శాస్త్రోక్తంగా కొనసాగిన గంగపూజ తదితర కార్యక్రమాలు

ఉరవకొండ, మార్చి 4 ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాలతోపాటు కర్నాటకలోనూ ప్రసిద్ధి చెందిన గవిమఠ సంస్థానంలో వెలసిన చంద్రమౌళీశ్వరస్వామి వార్ల బ్రహ్మోత్సవాలు క్రోధినామ సం వత్సరం ఫాల్గుణ శుద్ధ పంచమి మంగళ వారం రాత్రి వీరశైవ ఆగమ శాస్త్ర సంప్రాదా యం ప్రకారం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి ఆధ్వర్యంలో సహాయ కమీషనర్ కె.రాణి పర్యవేక్షణలో వైభవంగా ప్రారంభమయ్యాయి. గవిమఠంలోని కంకణ మంటమాన్ని సుందర ంగా ముస్తాబుచేసిన అనంతరం గజలక్ష్మి వెంట నడువగా ఆదోని చౌకీ మఠం కళ్యాణిస్వామి, అర్చకులు మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ మాస్టర్ సీవీవీ నగర్‌లోని నీటి ట్యాంకువద్దకు చేరుకొని అక్కడ పూజలు నిర్వహించిన అనంతరం మట్టి కుండల్లో గంగాజలాన్ని నింపారు. అనంతరం ఊరేగింపుగా మఠానికి చేరుకొ ని అశ్వర్థం చెట్టువద్ద పూజలు నిర్వహించి కంకణ మంటపంలో గంగా జలంతోపా టు అర్చకుల మంత్రోచ్చరణల మధ్య కొత్త మట్టి కుండల్లో నవధాన్యాల విత్తనాలను వేసి కంకణాలు కట్టుకు న్నారు. అంతకు మునుపు చంద్రమౌళీశ్వరస్వామి, గవి సిద్దేశ్వరస్వాములకు ప్రత్యేక పూజలు, అభిషే కాలు నిర్వహించారు. ఈ కార్యక్రమ లో మఠం ఏజెంటు పి.రాజన్నగౌడ్, సిబ్బంది నారాయణస్వామి, గోపి, వెంకటేష్, రఘు, కరి బసి, అర్చకులు విరుపాక్షి, కిరణ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గంగపూజ అనంతరం మట్టి కుండల్లో గంగాజలాన్ని తీసుకొస్తున్న దృశ్యం

గజలక్ష్మి వెంట నడవగా గంగ పూజకు వెళుతున్న ఆదోని చౌకీ మఠం కళ్యాణిస్వామి తదితరులు

విద్యుత్ దీపకాంతుల మధ్య గవిమఠ సంస్థానం

ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వైసిపికి చెంప పెట్టులాంటివి

- ప్రభుత్వంపై విద్యావంతులు సంతృప్తిగా ఉన్నారు - ఎన్నికల ఫలితాలపై వైసిపి ఫేక్ ప్రచారం చేస్తోంది - ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందన

అనంతపురం అర్బన్, మార్చి 4 ప్రభాతవార్త

9 నెలల కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంపై అన్ని వర్గాల సంతృప్తిగా ఉన్నారని, ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు, విద్యావంతులు సానుకూలంగా ఉన్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణే ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే అని ఆయన వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో కూటమి మద్దతిచ్చి అభ్యర్థులు ఐదు చోట్ల గెలవడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల చరిత్రలో దేశంలోనే రికార్డు స్థాయి మెజార్టీలతో ఘన వవిజయం సాధించడాన్ని బట్టి తెలుగుదేశం ప్రభుత్వంపై మేధావి వర్గం ఎంత సంతృప్తిగా ఉందనేది అర్థమవుతోందన్నారు. గత కొన్ని రోజులుగా వైసిపి నాయకులు ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని ప్రచారం చేస్తున్నారని, అయితే తాజాగా వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వారికి చెంప పెట్టులాంటివన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి పోటీలో లేకపోయినా, పిడిఎఫ్ అభ్యర్థుల కోసం పనిచేయాలని ఆ పార్టీ అధిష్టానం ఆదేశించి. తూర్పు, పశ్చిమగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంతోపాటు కృష్ణా, గుంటూరులో వైసిపి శ్రేణులు పిడిఎఫ్ అభ్యర్థుల కోసం పని చేశారని, కానీ వైసిపి ప్రచారం చేయడం వలన వారికి మరింత నష్టం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం పనితీరుపై పట్టభద్రులు సంతృప్తితో ఉండటంతోనే తొలి ప్రాధాన్యత ఓటుతో కృష్ణా, గుంటూరు పట్టభద్రుల స్థానంలో ఆలపాటి రాజా గెలుపొందినట్లు చెప్పారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల స్థానంలోనూ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ భారీ ఆధిక్యాన్ని సాధించారన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని తన చేతుల్లోకి తీసుకున్న ముఖ్య మంత్రి చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ గాడిలో పెట్టడానికి 9 నెలలుగా శ్రమిస్తు న్నా రన్నారు. ఇప్పటికీ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపి స్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సంక్షేమ తోపాటు అభివృద్ధి పనులపై ఫోకస్ పెట్టా రన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తీసుకురావ డంలో కూటమి ప్రభు త్వం ముందువ రుసలో ఉందన్నారు. కానీ వైసిపి మాత్రం ప్రభుత్వంపై అసంతృప్తి అంటూ వాస్తవ దూరమైన ప్రచారం చేసిందన్నారు. ఇప్పుడు పట్ట భద్రులు కూటమి అభ్యరు లకు ఓటు వేసి ఈ ప్రభుత్వానికి మద్దతు తెలిపారన్నారు. టీచర్ ఎమ్మెల్సీ ఉత్తరా ంధ్ర నియోజకవర్గం ఎన్నికల బరిలో టిడిపి లేదని, రఘువర్మ, గాదె శ్రీనివాసులు నాయుడు ఇద్దరికీ మొదటి, రెండో ప్రాధాన్యత ఓట్లు వేయాలని వేలాది మంది టిడిపి కేడర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా మా అధినేత చంద్రబాబు కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఎవరు గెలిచినా మనం మద్దతు ఇచ్చిన వారే అని స్పష్టం చేశారన్నారు. ఈ ఫలితాలతో వైసిపి వెన్నులో వణుకు పుడుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

నిర్మలకుమారిని అభినందించిన అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 4 ప్రభాతవార్త

నారీ రత్న అవార్డుకు ఎంపికైన ప్రిన్సిపల్ నిర్మల కుమారిని వైసిపి జిల్లా అధ్య క్షులు అనంత వెంకట రామిరెడ్డి అభినందించారు. మహిళ దినో త్సవం సందర్భంగా విజయవా డలో బిసి కళావేదిక ఆధ్వర్యంలో అనంతపురం నగరానికి చెందిన ప్రిన్సిపాల్ నిర్మలకుమా రిని నారీ రత్న అవార్డుతో సన్మా నించ నున్నారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరా మిరెడ్డిని వారి నివాసంలో నిర్మలాకుమారి మర్యాద పూర్వకంగా కలిసి నారీ రత్న అవార్డు గురించి వివరించారు. ఈ సందర్భంగా అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ.. మీరు అందించిన సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక అవార్డు రావడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.



నిర్మలాకుమారిని అభినందిస్తున్న అనంత వెంకటరామిరెడ్డి

నవోదయం 2.0పై విస్తృతంగా అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 4 ప్రభాతవార్త

నవోదయం 2.0పై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో నవోదయం 2.0 కార్యక్రమానికి సంబంధించి కళాజాత ప్రచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారం భించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాటుసారా నిర్మూలి ంచడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభిం చందని నవోదయం 2.0పై నెలరోజుల పాటు కళాజాత ద్వారా నాటుసారాపై అవగాహన కల్పించాలన్నారు. ఇందులో అధికారులు అందరీని భాగస్వామ్యం చేయాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నాటుసారా వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సామాజిక ఆర్థిక దుష్ప్రభావాలను వివరిం చాలని, నాటుసారా సేవించడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలకు అవగాహ న కల్పించాల న్నారు. రెండు నెలల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులంతా ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకునేలా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహి బిషన్, ఎక్సైజ్‌శాఖ డిప్యూటి కమీషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమీషనర్ మునిస్వామి, సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి, సిఐలు, జయనాథ్, సత్యనారాయణ, ఎస్ఐలు జాకీర్ హుస్సేన్, కృష్ణారెడ్డి, కళాజాత బృందం సభ్యులు పాల్గొన్నారు.

కళాజాత ప్రచార వాహనాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రేమించిన అమ్మాయి వ్యక్తిగత ఫోటోలు వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు కేసు నమోదు

రాప్తాడు, మార్చి 4 ప్రభాతవార్త

ఇటుకలపల్లి పోలీస్‌స్టేషన్ సిఆర్ నెం.18/2025 యు/ఎస్ 78(1), 351(1), 127(2), 79, 115(2), 308 (5), 109 బిఎన్ఎస్, ఎస్ఇ 66-ఇ ఐటి యాక్ట్ 2000-2008 అండ్ సెక్ 3(1)(డబ్ల్యూ)(ఐ), 3(2)(వి) ఆఫ్ ఎ స్సీ/ఎస్టీ (పిఓఎ) అమెండ్‌మెంట్ యాక్ట్ 2015 కేసులోని ఫిర్యాదు, ముద్దాయి కురుబ బ్యాళ్ల విష్ణువర్ధన్‌ను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు అనంతపురం రూరల్ ఎస్‌డిపిఓ వెంకటేషులు తెలిపారు.

ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. ఇద్దరూ రెండు సంవత్సరాల క్రితం నుంచి ప్రేమించుకొని, వ్యక్తిగతంగా ఫోటోలు, వీడియోలు తీసుకున్నారు. సదరు ఫిర్యాదిదారులు ఇప్పటికి సుమారు ఒక నెల రోజుల క్రితం నుంచి కంబదూరు గ్రామానికి చెందిన వేరే వ్యక్తితో ప్రేమిస్తున్నదనే చనువుగానే ఉన్నదనే అనుమానంతో ముద్దాయి ఆమెను చంపడానికి ప్రయత్నించడమే కాకుండా వారిద్దరూ కలసి వ్యక్తిగతంగా తీసుకున్న ఫోటోలను, వీడియోలను ఇన్‌స్టాగ్రామ్, యూటూబ్, వాట్సాప్‌లలోషేర్ చేసినందున మంగళవారం ఉదయం 11:30 గంటలప్పుడు అనంతపురం రూరల్ మండలం పూలకుంట గ్రామ పరిసరాలలో ఉన్న కురుబ తిమ్మప్ప స్వామి గుడి దగ్గర అరెస్టు చేసి అతని వద్ద నుంచి ఒక ఎపి 40 సిడి 6303 నెంబరు గల రాయల్ ఎన్‌ఫీల్డ్ హంటర్ 350 మోటారు సైకిల్, అతని దగ్గర ఉన్న 03 సెల్ ఫోన్‌లను, వారు వ్యక్తిగతంగా తీసుకున్న ఫోటోలు, వీడియోలు ఉన్న పెన్ డ్రైవ్‌ను స్వాధీనములోకి తీసుకొని రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపడమైంది. అనంతపురం రూరల్ ఎస్‌డిపిఓ విద్యార్థులను ఉద్దేశించి తెలియజేస్తూ.. మీరు మీ తల్లిదం డ్రుల ఆశయాల మేరకు మీరు ఒక లక్ష్యాన్ని నిర్దేశిం చుకొని సదరు లక్ష్యాన్ని చేరుకోవడానికి సరైన ప్రణాళిక చేసుకోసుకోవాలి. అంతేగాని విద్యార్థినీ, విద్యార్థులు ప్రమో మోజులో పడి, చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోకుండా ఉండాలని, అట్టు తప్పి ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైతులకు అందుబాటులో ఎరువులు

తనిఖీ చే స్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ

రాప్తాడు, మార్చి 4 ప్రభాతవార్త

.రైతులకు అవసరమైన ఎరువులను రైతు సేవా కేంద్రాలలోనే అందుబా టులో ఉన్నాయని జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ తెలియజేశారు. రాప్తాడు మండల పరిధిలోని ప్రసన్నా యనపల్లి ఎరువులు రేక్ పాయింట్‌ను జిల్లా కలెక్టర్ శివనారాయణ శర్మ తనిఖీ చేశారు. అనంతరం అయ్యవారి పల్లిలో ఉన్న ప్రైవేట్ అవేజ్‌గో డౌన్స్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. స్పిక్ కంపెనీ, యూరియా, డిఏపి కాం ప్లెక్స్ ఎరువులు గోడౌన్‌కు చేరినాయి అన్నారు. రెండు మూడు రోజుల్లో రైతు సేవా కేంద్రాలను చేర్చాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలో ఎరువుల కొరత ఎక్కడ లేదన్నారు. రైతులకి కావాల్సిన ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ ఎం. రవి, డిఎం ఏపి మార్క్‌ఫెడ్ అధికారి పెన్నేశ్వరి ఇన్‌చార్జ్ ఏఓ సోమవేఖర్, జెడిఏ ఆఫీస్ ఏఓ బాలునాయక్, బుక్కరాయసముద్రం ఏఓ సుందర్‌రెడ్డి, ఏఈఓ రంజిత, విఏఏ శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, మార్చి 4 ప్రభాతవార్త

ఉద్యోగుల సంక్షేమానికి తమ పాలక వర్గం కట్టుబడి ఉందని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తున్న ముగ్గురు సీనియర్ అసిస్టెట్లకు పరిపాలన అధికారులుగా పదోన్నతులు కల్పించి జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ చేతులు మీదుగా మం గళవారం జడ్పి కార్యాల యంలో ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని రీతిలో తమ పాలక వర్గ హయాంలో ఆఫీస్ సబార్డినేటర్ నుంచి ఎంపిడిఓల వరకు పదోన్నతులను పెద్ద ఎత్తున కల్పించామన్నారు. పదోన్నతి పొందిన ఉద్యోగులు అంకిత భావంతో పని చేసి జిల్లా పరిషత్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిం చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డికి, ఎంపిపి నల్లమాడ ఫణిశేఖర్‌రెడ్డికి ఎంపిపి అగళి, నరసింగరావుకు ఎంపిపి సోమందేపల్లిలకు నియమిస్తూ ఉత్త ర్వులు అందించారు. కార్యక్రమంలో జడ్పి సీఈఓ రామచంద్రారెడ్డి, డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్యలతోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పదోన్నతుల ఉత్తర్వులు అందిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

ఓపివైద్య సేవల కోసం ఆధార్ తప్పనిసరి

ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ వెంకటేశ్వరరావు

అనంతపురం వైద్యం మార్చి 4 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందడం కోసం వచ్చే రోగులు ఆధార్ కార్డు కానీ, అభ లేదా ఎన్టీఆర్ వైద్య సేవ కార్డు లలో ఏదో ఒక్కటి , ఆధార్ లింక్ కలిగిన మొబైల్ ను తప్పనిసరిగా తీసుకురావాలని అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో కోరారు. ఓపి వైద్య సేవ విస్తృతం కోసం అదనంగా నాలుగు ఓపి కౌంటర్లు ప్రారంభించామని, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ లో భాగంగా యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని వైద్య సేవలు పొందాలని సూచించారు

ఇందుకోసం 6 కొత్త స్మార్ట్ ఫోన్లు సిబ్బందికి ఇచ్చామని పేర్కొన్నారు. క్యూలైన్లో ఎక్కువ సమయం వృధా చేయకుండా డిజిటల్ ఆప్ ద్వారా ఓపి టోకెన్లు పొందవచ్చని దీనివల్ల సమయం ఆదావుతుందని తెలిపారు అభా కార్డు ద్వారా వైద్య సేవలు కోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్న రోగి వివరాలు ఆన్లైన్లో అందుబాటులో ఉండటం వల్ల దేశంలో ఎక్కడైనా తిరిగి వైద్యం పొందే పరిస్థితి ఏర్పడితే రోగి వివరాలు సమస్త డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటాయని కావున వైద్య సేవలు నిమిత్తం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చేవారు సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, నోడల్ ఆఫీసర్, ఏ బి డిమ్ డాక్టర్ సౌజన్య కుమార్. స్టాఫ్ నర్స్ జరీనా తదితరులు పాల్గొన్నారు.

జగనన్న , టిడ్కోఇళ్ళు పూర్తి చేయాలి

- కొడిమి, ఆలమూరు జగనన్న కాలనీ లో ఐరన్, ఇసుక, కంకరను కాపాడాలి

అనంతపురం మార్చి 4 ప్రభాతవార్త

గత ప్రభుత్వం జగనన్న ఇల్లు, అంతకు ముందు ప్రభుత్వం టిడ్కో ఇల్లు పేరుతో కోట్ల రూపాయల ప్రజా సంపద వృధా అయిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్ విమర్శించారు. అనంతపురం అర్బన్ పరిధిలోని ఇల్లు లేని పేదలకు అనంతపూర్ రూరల్ మండలంలోని కొడిమి, ఆలమూరు గ్రామాల్లో నిర్మించిన జగనన్న కాలనీలలో జిల్లా కమిటీ సభ్యుడు మన్నీల రామాంజనేయులు, రాప్తాడు కార్యదర్శి పోతులయ్య, స్థానిక నాయకులు నాగార్జున కలిసి పర్యటించారు.

అనంతపురం అర్బన్ లో సుమారు పదివేల మంది పేదలు జగనన్న ఇల్లకు అర్హులుగా ఎంపిక య్యారు. వీరికి కొడిమి, ఆలమూరు పంచాయితీల్లో ఇల్లు నిర్మించాలని ఏర్పా టు చేశారు. కొడిమి దగ్గర ఒక్క ఇల్లు పూర్తి కాలేదన్నారు. ఆలమూరు దగ్గర ఏడు వేల ఐదు వందల ఇల్లు కట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇల్ల నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వం ఇచ్చే మొత్తం సరిపోదని లబ్ధిదారుల నుండి అదనంగా 35 వేలు కాంట్రాక్టరు వసూళ్లు చేశారు. అయినా ఆలమూ రు కాలనీలో పది శాతం ఇల్లు కూడా పూర్తి కాలేదన్నారు. అక్కడ నివాసం వున్న వంద కుటుంబాలకు సరైన సౌకర్యాలు లేవు. ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో జగనన్న ఇల్ల నిర్మా ణం ఆగిపోయింది. కొడిమి, ఆలమూరు దగ్గర లక్షల విలువ చేసే ఐరన్ తుప్పు పట్టి పోతు ంది, అక్కడి ఇసుక, కంక ర, ఐరన్ యదేచ్ఛగా దొంగలి స్తున్నా అడిగే వారు లేరు. పేద ల సొంతింటి కల ఇలా దొంగల పరమౌతుందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం జెఎన్టీయు కాలేజీ వద్ద టిడ్కో ఇల్ల నిర్మాణం చేసింది. వైసీపీ ప్రభుత్వం ఆ ఇల్లను పూర్తి చేయకుండా నిలిపివేసింది. పూర్తి కాని ఇంటికి అప్పు చెల్లించ మని బ్యాంకు వారు నోటీసు ఇస్తున్నారని తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మధ్యం తరంగా నిలచిపోయిన ఇల్ల నిర్మాణం పూ ర్తి చేయాలని కోరారు. లబ్ధి దారులతో కలిసి పోరాటం చేస్తా మని ఆయన తెలిపారు.